## క్లుప్తంగా

### యాదగిరి క్షేత్రానికి వీల్ చైర్ల బహూకరణ



వీల్ చైర్లు అప్పగిస్తున్న లైఫ్ మెడికల్ సిస్టమ్స్ నిర్వాహకులు

**యాదగిరిగుట్ట:** యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి ఉప్పల్‌లోని లైఫ్ మెడికల్ సిస్టమ్స్ అధినేత ఉషాకిరణ్ పది వీల్‌చైర్లు బహూకరించారు. వీటిని ఆలయానికి వచ్చే దివ్యాంగులు, వృద్ధుల కోసం వినియోగించనున్నారు. ఉషాకిరణ్ బహూకరించిన వీల్‌చైర్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, నాయకులు సుడుగు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆరుట్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**యాదగిరిగుట్ట:** ఆరుట్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం స్వామి రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ శిక్షణ పొందిన యువతీ, యువకులకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు ఆరుట్ల సుశీలాదేవి, మమత, ఆరుట్ల కిషోర్ పాల్గొన్నారు.

### ఉన్నత ప్రమాణాలతో ఇంజనీరింగ్ విద్య

**భూదాన్‌పోచంపల్లి:** ఉన్నత ప్రమాణాలతో ఇంజనీరింగ్ విద్యనందించడమే తమ లక్ష్యమని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సీఈఓ బోయపాటి శ్రవణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా సుకుమార్, డీన్‌లు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రమణేశ్వరంలో శత రుద్ర శివలింగాల ప్రతిష్ఠాపన

**భువనగిరి:** భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలోని శివశక్తి షిర్డీసాయి అనుగ్రహం మహాపీఠంలో శ్రావణమాసం సందర్భంగా నిర్వహిస్తున్న శత రుద్ర శివలింగాల ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి ప్రాణ ప్రతిష్ఠ చేసిన శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు సిద్ధగురు భక్తులకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

### పలువురికి డాక్టరేట్

**మోత్కూరు :** మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన మర్రి విజయలక్ష్మికి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ ఎ.కృష్ణ శైలజ పర్యవేక్షణలో ఫార్ములేషన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ గ్యాస్ట్రో రిటన్టివ్ ఫ్లోటింగ్ మైక్రో స్పియర్స్ ఆఫ్ హైపర్టెన్సిటీ డ్రగ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందినట్లు ఆమె తెలిపారు. డాక్టరేట్ పొందిన విజయలక్ష్మిని పలువురు అభినందించారు. మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక గణేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఇటీవల జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, వైస్ ,చాన్స్‌లర్ కుమార్ మొగలారం చేతుల మీదుగా ఆయన డాక్టరేట్‌ను అందుకున్నారు. ప్రొఫెసర్ కృష్ణ చైతన్య పర్యవేక్షణలో తెలంగాణలో దళితుల సామాజిక, ఆర్థిక జీవన విధానం, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని, దళిత బంధు పథకం ఎలా ఉపయోగ పడింది అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు ఆయన తెలిపారు.

**ఎర్రగుంట విశ్వనాథ్‌కు..**

**తుర్కపల్లి:** మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట విశ్వనాథ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఫార్మసీ , ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాల్లో ఆయన చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ లభించినట్లు ఆయన తెలిపారు. ఆయనకు డాక్టరేట్ పొందిన ఆయనను స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

### పరిహారం చెల్లించాలి

**చౌటుప్పల్ రూరల్:** ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని మందోల్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయ చెర్వు గ్రామాల్లో నీట మునిగిన పొలాలను బుధవారం పలువురు సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండే శ్రీశైలం, సప్పిడి రాఘవరెడ్డి, మంద బుచ్చిరెడ్డి, బూరుగు వెంకట్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## అధ్వానంగా రోడ్లు.. ప్రయాణికులకు ఇబ్బందులు

**చౌటుప్పల్ :** ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణ కేంద్రంలోని రోడ్లన్నీ బురదమయంగా మారాయి. పట్టణ కేంద్రం నుంచి వలిగొండకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. అడుగడుగునా గుంత లు ఏర్పడి వర్షపు నీటితో నిండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు నుంచి రాంనగర్ కాలనీ వెళ్లే రోడ్డు, భాస్కర్ టాకీస్ వద్ద రోడ్డంతా బురదమయంగా మారడంతో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



బురదమయంగా మారిన చౌటుప్పల్-వలిగొండ ప్రధాన రోడ్డు



చౌటుప్పల్- వలిగొండ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షపు నీరు



వెంకటరమణ కాలనీకి వెళ్లే మార్గంలో..



రాంనగర్‌కాలనీలో..

## ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ హనుమంత రావు

**మోటకొండూర్:** ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన తనిఖీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారులకు ఇసుక ఇబ్బందులు లేకుండా, దశల వారీగా రావాల్సిన డబ్బులను వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఇందిర, మండల ప్రత్యేక అధికారి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

కె నర్సింగరావు, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, హౌసింగ్ ఏఈ రవిచంద్ర తదితరులు ఉన్నారు.

### బ్రిడ్జి పనులు ప్రారంభించాలని సంతకాల సేకరణ

**భువనగిరిటౌన్ :** పట్టణంలోని సింగన్నగూడెం చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ అధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జి మంజూరై పది నెలలు కావస్తున్న ఇంతవరకు పనులు ప్రారంభించ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ



సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

కార్యదర్శి మాయ కృష్ణ , నాయకులు చింతల శివ, కొలుపుల కృష్ణ, ఎనబోయిన లింగమూర్తి, చింతల సత్యనారాయణ, మద్ది నరసింహ, మన్నె రమేష్ మన్నే రాజు, వెంకటేశం పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ మనోహర్

**రామన్నపేట :** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాపురం సబ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ప్రస్తుత సీజనల్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ శాలిని ఎఎన్ఎం ఆదిలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**వలిగొండ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని నాగారం గ్రామంలో అయన పర్యటించారు. గ్రామంలో డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న బాధితులను కలిసి పరామర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి శానిటైజేషన్ చేయించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ సాయి, డాక్టర్ శోభా, డాక్టర్ జ్యోతి, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : నాగారం గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి మనోహర్

**పరిశుభ్రతతోనే సంపూర్ణ అరోగ్యం**

**రాజాపేట :** పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయూష్ డాక్టర్ చందన, హెల్త్ సూపర్‌వైజర్ ప్రేమలత, ఏఎన్ఎం అనిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న హన్మంతరావు

**చౌటుప్పల్ :** ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీ , మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010పద్దు సాలరీలు ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, జిల్లా నాయకుడు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, అశోక్, రేపాల శ్రీనివాస్, నల్లంకి శంకర్, రామకృష్ణారెడ్డి, బేతి శ్రీనివాస్, అంతటి వెంకటేష్ పాల్గొన్నారు.

### నూతన సమభావన సంఘాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీఓ జంగారెడ్డి

**ఆత్మకూరు(ఎం):** నూతన సమభావన సంఘాలు ఏర్పాటు చేయాలని అడిషనల్ డీఆర్‌డీఓ జంగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన మోత్కూరు, ఆత్మకూరు(ఎం) వీఓఏల సర్వ సభ్య సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో డీపీఎం ప్రభాకర్, బాలరాజు, స్త్రీనిధి ఆర్ఎం గోకినపల్లి రామకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కందుకూరి రేణుక, ప్రధాన కార్యదర్శి రచ్చ పల్లవి, ఏపీఎం నర్సింహ, కార్యదర్శి గుండు మాధవి, దుంప కవిత, సీసీలు లోడి భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

### మోత్కూర్‌ను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని వినతి

**మోటకొండూర్:** మోత్కూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణకు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిమెల నర్సయ్య, గొలుసుల శ్రీనివాస్, కోక భిక్షం తదితరులు ఉన్నారు.

### ద్విచక్ర వాహనం చోరీ

**భువనగిరిటౌన్:** ఆస్పత్రి ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ ఘటన భువనగిరి పట్టణంలో బుధవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం కేసారం గ్రామానికి చెందిన అంజయ్యగౌడ్ బుధవారం మధ్యాహ్నం తన టీవీఎస్ ఎక్సెల్‌పై భువనగిరి పట్టణంలోని న్యూ భారత్ ఆస్పత్రి పార్కింగ్ చేశాడు. పది నిమిషాల తర్వాత వచ్చి చూడగా.. ద్విచక్ర వాహనం కనిపించలేదు. దీంతో భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

### నానో యూరియాపై అవగాహన

**భూదాన్‌పోచంపల్లి :** మండల కేంద్రంలో నానో యూరియా వాడకంపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ శైలజ ఏఈఓలు నరేశ్, రాజేశ్; శ్వేత, స్వప్న పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** మండలంలోని మునీరాబాద్ గ్రామంలో బుధవారం నానో యూరియా పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

### శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో మంగళవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బండి కృష్ణ, దొడ్డి అలివేలు, రాజగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ, నాయకులు నోముల మాధవరెడ్డి, ఎం.యాదగిరి, గరిసె జంగయ్య, పానుగంటి లింగస్వామి, బద్దం రాజేశ్వర్, ఎర్ర శంకరయ్య, పబ్బు యాదయ్య, బీమగాని నర్సింహ, పెద్దిరెడ్డి యాదగిరి పాల్గొన్నారు.

**మోత్కూరు :** మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉట్టి కొట్టించారు. శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఝెరెడ్ల కమలాకర్‌రెడ్డి, ఏఏపీసీ చైర్మన్ పబ్బు అరుణ, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

### గుంతలు పూడ్చివేత

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని పోచంపల్లి - భీమనపల్లికి రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న గుంతలను బుధవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు కంకర, డస్ట్ పోసి పూడ్చి వేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శంభారెడ్డి, పాండు, సిలువేరు శేఖర్, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఈరటి మల్లేశ్, కల్యూరి హరికృష్ణ, రాసాల సాయి, రాజు, శేషు ఉన్నారు.

### మొక్కలు నాటాలి

**గుండాల :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రిన్సిపాల్ రాము అన్నారు.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుంట రమేష్‌కుమార్, పృథ్వీ, సోమేష్, సురేష్, రమేష్, బి.వి.జాన్, రాజేందర్, దశరథ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

**మోత్కూరు :** పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. బుధవారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ జస్టిస్ ప్రభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్, ప్రోగ్రాం కన్వీనర్ పి.ఈశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కె.నర్సింహా రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సీహెచ్.లింగస్వామి, అంజయ్య, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**యాదగిరిగుట్ట :** పట్టణ కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బంధారపు భిక్షపతి, మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, గుండు నర్సింహ, మంగ కిరణ్, కీసరి బాలరాజు, బాల్‌రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరు:** హైదరాబాద్‌లోని సచివాలయం వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి నివాళులర్పించారు.

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రె ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, పట్టణ ఉపాధ్యక్షుడు వంగూరి పాండు, ప్రధానకార్యదర్శి వెంకటేశ్, కార్యదర్శి కుక్క కుమార్, సంజీవ, జింకల జయసూర్య, పెంట నవీన్, గంగదేవి మహేశ్, గుండు నవీన్, చేరాల మహేశ్, వంశీ, మల్లారెడ్డి, మస్న ప్రసాద్, కృష్ణ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మా, రాజీవ్ స్మారక ఫౌండేషన్ కోశాధికారి ఎంఏ. ఖయ్యూం, నాయకులు ఎండి.జానిబాబు, చెరుకు లింగస్వామి, నల్ల నర్సింహ, ఆవుల ఏసుదాసు, ఎండీ ఎజాస్‌పాష, వీరమళ్ల సత్తయ్య, కంచర్ల జంగయ్య, ఊదరి యాదయ్య పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, డైరెక్టర్‌లు నోముల వెంకటరెడ్డి ఎగ్గిరి యాదగిరి, ముద్దసాని సిద్దులు, గండెగాని అయిలయ్య,ఎలగందుల మహేష్, పంజాల నర్సయ్య, నాగం లక్ష్మారెడ్డి, కట్టెకోల హన్మంతు గౌడ్, భాస్కర్, తండ శ్రీశైలం, బూడిద శేఖర్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**తుర్కపల్లి :** మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఏలుగల రాజయ్య, చాడ బాస్కర్ రెడ్డి, ధనావత్ మోహన్ బాబు నాయక్, వెంకటేష్, సన్నాయిల రఘు, రమేష్, పాముల రాజు, హనుమంతు, శ్రీకాంత్, సురేందర్, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, నూతి రమేష్, తుమ్మల యుగంధర్ రెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ, పబ్బు సురేందర్, చిలుగూరి సత్తిరెడ్డి,ఆరూర్ నర్సింహ, కాసుల వెంకన్న, కొండూరు సాయి, బుగ్గ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు వనం చంద్రశేఖర్ , మార్కెట్ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, సేవాదల్ నియోజకవర్గ కన్వీనర్ మోటె రమేష్, పున్న అమరేందర్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ అక్రం, నాజర్, అబ్రహంకుమార్, గుర్జాల అంజిరెడ్డి, సాల్వేరు లింగం, ఆముద లక్ష్మన్ గొలుసుల ప్రసాద్ పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీను నాయక్, మందుగుల బాలకృష్ణ, కరెంటోత్ భిక్షపతినాయక్, లక్ష్మయ్య, ముత్యాలు, బిచ్చానాయక్, రెడ్డినాయక్, నాతి లక్ష్మణ్, చుక్క స్వామి, రాజు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి లో..



యాదగిరిగుట్ట: రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**రాజాపేట :** మండల కేంద్రంలో బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజుగౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెటంయ్య గౌడ్, కేదారి గౌడ్, ఐరేణి నవీన్, బొడ్డుల స్వామి, కొక్కొండ సిద్దులు, రావుల హరిబాబు, రాంగాళ్ల శ్రీను, భిక్షపతి పాల్గొన్నారు.

**మోటకొండూర్:** మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కరుణి రఘునాథరాజు, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, తండ పాండురంగయ్యాగౌడ్, బుగ్గ శ్రీశైలం, వంగాల మల్లేష్‌గౌడ్, పేరబోయిన కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ షర్ఫోద్దిన్, ఇమ్మడి దశరథ గుప్తా, చిందం ప్రకాష్, దార సైదులు, పి.వెంకన్న, కె.రవికుమార్, నారాయణ, సిరాజోద్దిన్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**భువనగిరి :** గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్డ్ భవనంలో గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవరాత్రోత్సవాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే ఉత్సవసమితికి తెలియజయాలన్నారు. పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సమయంలో ఎలాంటి అవశృతులు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షకాలం కావడంతో విద్యుత్ స్తంభాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి



మాట్లాడుతున్న రత్నపురం శ్రీశైలం

గౌరవ సలహాదారులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన బెల్లంకొండ చందు, కోశాధికారి పోకల రవీందర్, కాలేరు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు రాజు, కాలియా నాగరాజు, తాడూరి రాజ్‌కుమార్, వాస నర్సింగ్, సాయి చరణ్,రమేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

**తుర్కపల్లి:** మండలం వాసాలమర్రి గ్రామంలో పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. విగ్రహ దాత కోల సుగుణమ్మ,ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు సత్యనారాయణ శర్మ, గోపాల శర్మ, రాదాపతి శర్మ, భవానంద శర్మ, గోవరాజు సత్యం, ప్రణయ్, రఘు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో బీఆర్ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శంకరనందా స్వామి, షాలపురం పంతులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**సైబర్ నేరాలపై అవగాహన**

**మోత్కూరు :** మోత్కూరు పట్టణంలోని చెరువు కట్ట చౌరస్తా వద్ద ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**ప్రమాదకర విద్యుత్ వైర్లను తొలగించాలి**

**భువనగిరి :** నివాసాలపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీ నర్సయ్య, ఎల్లయ్య, రమేష్, రవి, రాములు, రమేష్,మహేందర్, శేఖర్ పాల్గొన్నారు.

**విద్యార్థులకు టై, బెల్టులు అందజేత**

**భూదాన్‌పోచంపల్లి :** మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల పేరెంట్ కమిటీ అధ్యక్షుడు ఏనుగు భానుప్రకాశ్‌రెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు టై , బెల్టులు, ఐడీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు బండారు ప్రకాశ్‌రెడ్డి, కొండమడుగు మైసయ్య, రాంరెడ్డి, కుక్కలి మహేశ్, అంజయ్య, ప్రధానోపాధ్యాయుడు మధుబాబు, ఉపాధ్యాయులు కృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

**క్రీడా దుస్తులు..**

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎల్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు లగ్గాల సత్తమ్మ సోమయ్య, శోభ పురుషోత్తం సహకారంతో 52 మంది విద్యార్థులకు బుధవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకన్న, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, గౌడ సంఘం అధ్యక్షుడు రాగటి యాదగిరి పాల్గొన్నారు.

**రోడ్డు మరమ్మతులు చేపట్టాలి**

**వలిగొండ :** రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం నాయకులు మద్దెల రాజయ్య అన్నారు. మండలంలోని గోకారం లో ధ్వంసమైన రోడ్డును బుధవారం పలువురు సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం గోపరాజుపల్లి నుంచి వేములకొండ వరకు మెటల్ రోడ్డు నిర్మించాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, సురేందర్, సురేష్, వెంకటేశం, రామస్వామి, యాదయ్య, వెంకటేశం, జంగయ్య, ఎల్లయ్య, భాస్కర్, పరమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

**నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి**

**చౌటుప్పల్ :** విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని పట్టణ ఎస్ఐలు రమేష్, మహేష్‌భార్గవ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని నారాయణ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన క్యాబినేట్ ఇన్‌స్టాలేషన్ ప్రొగ్రామ్‌కు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవనీత, ఏవో బాతరాజు వెంకటేష్, వెంకన్న, వైస్ ప్రిన్సిపల్ ప్రసన్నసబిత, సాయిశ్రీ పాల్గొన్నారు.

**బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా అభయేందర్**

**సంస్థాన్ నారాయణపురం:** బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా అయితరాజు అభయేందర్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు బుధవారం నియామక పత్రం అందజేశారు.

**యూరియా కొరత లేకుండా చూడాలి**

**గుండాల :** యూరియా కొరత లేకుండా చూడాలని ఎంపీడీవో పి.దేవేందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట సీఈవో నాగయ్య, ఏవో సూరజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**శతాధిక వృద్ధుడు మృతి**

**అడ్డగూడూరు :** అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గుత్త సోమయ్య(103) బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ఆయన ఉమ్మడి మోత్కూరు, గుండాల మండలంలోని పలు పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఆయన మృత దేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

**గుజ్జ సోమనర్సయ్యకు సన్మానం**

**మోత్కూరు :** బీజేపీ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన మోత్కూరుకు చెందిన గుజ్జ సోమనర్సయ్యను బుధవారం ఆ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, జినుకల దశరథ, మరాటి విజయలక్ష్మి, అన్నెపు సత్యనారాయణ, తిరుమలేష్ పాల్గొన్నారు.